

## మినీ శిల్పారామంలో ఆకట్టుకున్న నాట్య ప్రదర్శనలు

ఉప్పల్, అక్టోబరు 22 ప్రభాతవార్త : ఉప్పల్ మినీ శిల్పారామంలో వారంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శనివారం వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ ఒడిసి నృత్యకారిణి గుళ్లపూడి రామన్ శిష్య బృందంచే ఒడిసి నృత్య ప్రదర్శన ఆహుతులను ఆకట్టుకుంది. మంగళ చరణ్, స్థాయి, ఆరువై పల్లవి, అభినయ, మోక్ష అంశాలను ప్రదర్శించి మెప్పించారు. డాక్టర్ మైదిలి అనూప్ ముఖ్యఅతిథిగా విచ్చేసి కళాకారులను అభినందించారు. వారంతపు సెలవు దినం కారణంగా సందర్శకుల నుంచి మంచి స్పందన వచ్చిందని నిర్వహాకులు తెలిపారు.



హైదరాబాద్ వార్త

# మొదలైన దీపావళి సందడి

### మార్కెట్‌లోకి రకరకాల టపాసులు..

### చైనా ఉత్పత్తుల విక్రయాలు

### స్వీట్ షాపుల్లోనూ జోరుగా అమ్మకాలు

హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త: దీపావళి వెలుగుల పండుగ. బాణాసంచా కాల్చడం అంటే ఎరికైనా ఇష్టమే..మార్కెట్‌లో రకరకాల టపాసులు అందుబాటులోకి వచ్చాయి. ఎన్నోరకాల బ్రాండ్స్ లభ్యమవుతున్నాయి. గతేడాది కంటే ఇప్పుడు అధికంగా కొనుగోలు చేసే అవకాశం ఉందని వ్యాపారులు చెబుతున్నారు. నాణ్యత కలిగిన ఉత్పత్తులనే కొనుగోలు చేయాలని డాక్టర్లు చెబుతున్నారు. దీనవల్ల క్రాకర్స్ కాల్చే సమయంలో ప్రమాదాలు జరగకుండా ఉంటాయి. ధరల్లో వ్యత్యాసాన్ని గమనించి డిస్కౌంట్ గురించి తెలుసుకుని షాపింగ్ చేయాలని అనుభవజ్ఞులు సూచిస్తున్నారు. ముఖ్యంగా మహిళలు, చిన్నపిల్లలు రంగు రంగుల స్పార్క్స్ వచ్చే ఫ్లవర్‌పాట్స్, ఫ్యాన్సీ షాట్స్, భూచక్రాలు, ట్వింకిల్ స్టార్‌స్పార్క్స్, రాకెట్స్, పెన్సిల్ వంటివి ఇష్టపడతారు. ఇక పెద్దలైతే భారీ శబ్దాలు చేసే బాంబులు, రాకెట్స్ వంటివి థౌజండ్‌వాలాలు వంటివి కాల్చడానికి మొగ్గుచూపుతున్నారు. చాలా మందిక్రాకర్స్ కొనుగోలు హోల్‌సేల్‌లోనే కొనాలనన్న ఆసక్తితో నగరంలోని హోల్‌సేల్ మార్కెట్‌లకు తరలి వెళ్తున్నారు. బేగంబజార్, సికింద్రాబాద్, మహంకాళీ స్ట్రీట్, మలక్‌పేట్ తదితర ప్రాంతాల్లో అమ్మకాలు జోరుగా పుంజుకుంటున్నాయి. పెద్దమార్కెట్‌లే కాకుండా కూకట్‌పల్లి, సనత్‌నగర్ యూసఫ్‌గూడ, హైటెక్‌సిటీ సికింద్రాబాద్, దిల్‌షుఖ్‌నగర్, మలక్‌పేట్, ఎగ్జిబిషన్‌గ్రౌండ్, ఎన్టీఆర్‌స్టేడియం, వనస్థలిపురం, కంటోన్మెంట్, చార్మినార్ ప్రాంతాల్లో పెద్దసంఖ్యలో క్రాకరీ స్టాల్స్ ఏర్పాటు చేశారు. నగరంలో ప్రతిసంవత్సరం క్రాకర్స్‌పై దాదాపు 100కోట్ల నుంచి 150 కోట్ల వ్యాపారం జరుగుతుందని వ్యాపారులు అంటున్నారు. నగరానికి సరఫరా అయ్యే క్రాకర్స్ ఎక్కువశివకాశీ నుంచే దిగుమతి అవుతాయి.

**అందుబాటులో ఫ్యాన్సీక్రాకర్స్..** క్రాకర్స్ విషయంలో ఈసారి అనేక వెరైటీలు అందుబాటులో ఉన్నాయి. ముఖ్యంగా నగర వాసులు ఈసారి ఫ్యాన్సీ ఐటమ్స్‌కే ప్రాధాన్యత ఇస్తున్నట్లు వ్యాపారులు తెలిపారు. ఫ్యాన్సీ క్రాకర్స్‌లో 12షాట్స్, 100 షాట్స్, కలైడోస్కోప్, 100 షాట్స్ ,బ్యూటీ 50షాట్స్, వండర్‌ఫుల్, ఖుషీ, జూబ్లీగ్రేట్ 16, న్యూపారడైజ్, డిస్కోస్ప్లాష్, విస్‌లింగ్ స్పార్క్స్, ఉన్నాయి. జంబో ఫ్యాన్సీలో థౌజెండ్



వాలా, టు ఫైవ్‌టెన్ థౌజెండ్‌వాలాలు, ఫోరా ఫౌంటేయిన్, నానో ఫౌంటేయిన్, హ్యాపీ సంతోష్, మ్యాజిక్‌విప్, మెర్క్యూరీ సిరీస్ ఉన్నాయి. ఈసారి ఫ్యాన్సీ ఐటమ్స్‌లో చైనా బాంబులు కూడా ఉన్నాయి.

**పెరిగిన స్వీట్ల అమ్మకాలు..** దీపావళి అంటే ముందుగా గుర్తొచ్చేవి స్వీట్స్,...వ్యాపార వర్గాలు స్వీట్లు పంచడం అనవాయితీ. ఇళ్లలోనూ స్వీట్లతే ప్రత్యేకత, దీపావళి నేపథ్యంలో ఇప్పుడు స్వీట్స్‌ధరలకు డిమాండ్ పెరిగింది. దీంతో ధరలు కొండెక్కాయి. కెజీ స్వీట్స్ 350 నుంచి 1000 వరకు పలుకుతుంటే ..పెనీలు కేజీ 350కి చేరాయి. దీంతో పండుగకు రెండుమూడురోజుల ముందే స్వీట్ షాపులు కొనుగోలు దారులతో కలకలలాడుతన్నాయి.

## నగరంలో పండుగ కొనుగోళ్ల సందడి



దీపావళి సందర్భంగా కొనుగోళ్లు చేస్తున్న మహిళలు

### వెలుగుల పండగ దీపావళిలో

# కంటి చూపు జాగ్రత్త!

### కనీస జాగ్రత్తలు పాటించాలని వైద్యుల సలహా

నార్సింగి, అక్టోబర్ 22 ప్రభాతవార్త : వెలుగుల పండుగ దీపావళి సంబరాలు ఆనందోత్సాహాల మధ్య జరుగాలంటే పిల్లలు, పెద్దలు అందరూ కనీస జాగ్రత్తలు పాటించాలని సరోజినిదేవి కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వి.రాజలింగం 'ప్రభాతవార్త'కు వివరించారు. కంటి వైద్యాన్ని అందించడంలో దక్షిణ భారత దేశంలోనే పేరుగాంచిన సరోజినిదేవి కంటి ఆసుపత్రిలో అన్ని శస్త్రచికిత్సలు చేసేందుకు అత్యాధునిక వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు కళ్లకు ఏ చిన్న ఇబ్బందులు తలెత్తినా వెంటనే ఆసుపత్రికి వచ్చి ఉచితంగానే నయం చేసుకోవచ్చని సూచించారు. దీపావళి పర్వదినాన చిన్నపాటి జాగ్రత్తలు పాటించకుండా పటాకులు పేల్చడం వలన పదుల సంఖ్యలో సరోజినికి చికిత్స నిమిత్తం వస్తున్నారని, ప్రమాదం జరిగిన తరువాత బాధపడే కంటే ప్రమాద నివారణ చర్యలు చేపట్టడం శ్రేయస్కారమని వివరించారు. గతంలో చాలా మంది అజాగ్రత్తగా బాణాసంచాను పేల్చి కంటి చూపును శాశ్వతంగా పోగొట్టుకున్నారని, ఈ సారి దీపావళి పర్వదినాన అలాంటి విషాద సంఘటనలు జరుగకూడదన్న ఉద్దేశంతో ప్రజలకు ముందు జాగ్రత్త చర్యలు, సూచనలు చేయడం జరుగుతుందని, వీటిని పాటించి వెలుగుల పండుగను ఇంటిల్లిపాదంతా సంతోషంగా జరుపుకోవాలని డాక్టర్ రాజలింగం పేర్కొన్నారు.



సరోజినిదేవి కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వి.రాజలింగం

**అత్యవసర సర్వీసుల నెంబర్లు :**

1. అంబులెన్స్ ........................ 108
2. ఫైర్ కంట్రోల్ నెంబర్ ................ 101,040-23442941
3. సరోజినిదేవి ఆసుపత్రి నెం............ 040-2331274, 27535239
4. ఉస్మానియా ఆసుపత్రి నెం .......... 9290429197
5. ఇఎస్ఐ ఆసుపత్రి నెం ............. 040-23701232,23701233

**బాణాసంచ పేల్చే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

తక్కువ శబ్దం వచ్చే పటాకులనే ఇళ్లమధ్య కాల్చాలి • ఎక్కువ శబ్దం వచ్చే పటాకులను మైదానాలలో గ్రూపులుగా పేల్చడం శ్రేయస్కారం • గుడిసెలు, పసుగ్రాసం ఉన్న ప్రాంతాలలో బాణాసంచను పేల్చడం ప్రమాదకరం • చిన్న పిల్లలు బాణాసంచాను కాలుస్తుంటే పెద్దలు విధిగా దగ్గరుండాలి • చిచ్చుబుడ్లు, తారాజువ్వలు చేతితో కాకుండా అగరబత్తులతో కాల్చాలి • బాణాసంచాను పేల్చే ముందు ఇసుకను, బకెట్‌లో నీటిని తప్పకా ఉంచుకోవాలి • కళ్లకు అద్దాలు పెట్టుకోవడం, కాళ్లకు చెప్పులు వేసుకోవడం అత్యవసరం • పేలని బాంబులకు దగ్గరా వెళ్లవద్దు • తలను దూరంగా ఉంచే బాంబులు పేల్చాలి • పేల్చిన బాణాసంచా కడ్డీలను వెంటనే బకెట్‌లోని నీటిలో వేయాలి • డబ్బాలు, సీసాలలో పెట్టి తారాజువ్వలను పేల్చకూడదు. కేవలం ఇసుకలో మాత్రమే పెట్టి పేల్చాలి • ప్రమాదవశాత్తు కళ్లకు, శరీర భాగాలకు బాణాసంచ వలన గాయాలు అయితే వెంటనే మంచినీటితో శుభ్రపరిచి ఆసుపత్రికి తీసుకెళ్లాలి • శరీరంలోని అన్ని భాగాలలోకెల్లా నేత్రాలు అతి సున్నితమైనవని, ప్రధానమైనవని వీటిని జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు • అజాగ్రత్తగా టపా సులు పేల్చి కంటి చూపును శాశ్వతంగా కోల్పోయిన వారు చాలా మంది ఉన్నారని, జాగ్రత్తలు పాటించి చూపును కాపాడుకోవాలని సూచించారు • సరోజినిదేవి కంటి ఆసుపత్రిలో దీపావళి పర్వదినాన ఎవరైనా గాయాలకు గురైతే అత్యవసర చికిత్సలు అందించేందుకు 24.గంటల పాటు ఆరుగురు ప్రత్యేక వైద్యులు అందుబాటులో ఉంటారని, బాధిత ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూపరింటెండెంట్ డాక్టర్ వి.రాజలింగం సూచించారు.

## ఇంటితాళాలు పగులకొట్టి చోరీ

మలక్‌పేట, అక్టోబర్ 22 ప్రభాతవార్త : ఇంట్లో ఎవరూ లేని సమయంలో దొంగలు ఇంటితాళాలు పగులకొట్టి చోరి చేసిన ఘటన చాదర్‌ఘాట్ పిఎస్ వరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... శంకర్‌నగర్‌లో నివసించే కార్పెంటర్ మహ్మద్ ఫిరోజ్ ఈనెల 21న కుటుంబసబ్యులతో కలిసి బోరబండకు వెళ్లారు. శనివారం వచ్చి చూడగా ఇంటితాళాలు వగులకొట్టి ఉన్నాయి. దొంగలు ఇంట్లోని బీరువా సైతం వగులకొట్టి అందులోని రూ.15000 నగదు, అర తులం బంగారు ఆభరణాలు, 8 తులాల వెండి వస్తువులు చోరి చేసారు. బాధితుడి ఫిర్యాదు మేరకు చాదర్‌వూట్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## యాదవులు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలి

### మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

కంటోన్మెంట్, అక్టోబర్ 22 ప్రభాతవార్త : యాదవులు, కుర్మలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి సాధించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. శనివారం వెస్ట్‌మారేడ్‌పల్లిలోని ఆయన నివాసం వద్ద ఈనెల 26న మన్నుగూడలోన బీఎంఆర్ సార్థ కన్వెన్షన్‌లో జరిగే యాదవ కుర్మల ఆత్మీయ సమ్మెళనం బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం యాదవ సంఘం ముఖ్య నాయాకుల సమావేశంలో మాట్లాడుతూ జనాభా పరంగా యాదవ కుర్మలు పెద్ద సంఖ్యలో ఉన్నారని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంకు ముందు యాదవ, కుర్మలను కేవలం ఓటు బ్యాంకులాగానే చూశారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ యాదవులకు రాజకీయంగా అభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో పెద్దపీట వేశారన్నారు. అదేవిధంగా ఆర్థికంగా, సామాజికంగా, అభివృద్ధి సాధించేందుకు రూ. 11వేల కోట్ల సబ్సిడీపై గొర్రెల యూనిట్లను పంపిణీ చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యాక్రమంలో గొర్రెలు, మేకల అభివృద్ధి ఫెడరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజ్ యాదవ్, కార్పొరేటర్ సరాల వెంకటేష్, యాదవ సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడుగోవర్ధన్ యాదవ్, డీసీఎంఎస్ చైర్మన్ పట్టెపు జానయ్య, శ్రీనివాస్, సుధాకర్, అంజయ్య, ఐలేష్, రాజారం, శ్రీహరి, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

## మహిళలు స్వయం ఉపాధి కల్పించుకోవాలి : డాక్టర్ కె లక్ష్మణ్

సికింద్రాబాద్, అక్టోబర్ 22 ప్రభాతవార్త : మహిళలు అన్ని రంగాలలో అత్భుతమైన పని తీరును ప్రదర్శిస్తున్నారని రాజ్యాసభ సభ్యుడు, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె లక్ష్మణ్ అన్నారు. ఆజాదికా అమృత్ మహోత్సవం సందర్భంగా మహాత్మ జ్యోతీరావు పూలే సతీమణి సావిత్రి పూలే వేల్ఫేర్ అసోసియేషన్, బౌద్ధనగర్ కంటెస్టెడ్ కార్పొరేటర్ మేకల కీర్తిహర్షకిరణ్‌ల ఆధ్వర్యంలో 100 మందికి దళిత మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్ల పంపిణీ జరిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు అన్ని రంగాలలో శిక్షణ ఇచ్చి వారు స్వయంగా వాళ్లకాళ్ల మీద వాళ్లు నిలబడేలా జీవనోపాధి పొందుతున్న మహిళలను అభినందించారు. కేంద్ర ప్రభుత్వం మహిళ అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు జరుపుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాధవి, సౌజన్య, దీప్తి, సరోజ, సరిత, మేకల సారంగపాణి, రాచమల్ల కృష్ణమూర్తి, హరి, ప్రభుగుప్త, హనుమంతు ముదిరాజ్, శ్రీధర్, అయ్యప్పరెడ్డి, కుమార్, ప్రతాప్, శ్రీనివాస్, రాజు, క్రాంతి, సతీష్‌కుమార్, నీలం శ్రీనాథ్‌లు పాల్గొన్నారు.



కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్న డాక్టర్ కె లక్ష్మణ్

## నెక్లెస్ రోడ్డులో క్యాన్సర్‌పై అవగాహన నడక

హైదరాబాద్, అక్టోబరు 22 ప్రభాతవార్త : నెక్లెస్ రోడ్‌లోని జలవిహార్ వద్ద ఎంఎంజే క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన నడక ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రొమ్ము క్యాన్సర్‌పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వాక్, మారథాన్ నిర్వహించడం మంచి ఆలోచన అని పేర్కొన్నారు. రొమ్ము క్యాన్సర్‌పై అవగాహనతో ఉండటం, మమో గ్రామ్ పరీక్షలు చేయించుకోవటం, కనీస వ్యాయామం, మంచి జీవన శైలి అలవాటు చేసుకోవటం వల్ల దీని బారిన నుంచి కాపాడుకోవచ్చన్నారు. ప్రాథమిక దశలోనే రోగ నిర్ధారణ జరగటం వల్ల త్వరగా చికిత్స పొంది వంద శాతం రోగం నయం చేసుకోవటం సాధ్యం అవుతుందన్నారు. సిఎం కెసిఆర్ ఆదేశాలతో ప్రభుత్వం క్యాన్సర్ నియంత్రణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించిందన్నారు.



నెక్లెస్ రోడ్‌లోని జలవిహార్ వద్ద ఎంఎంజే క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన నడక ప్రారంభిస్తున్న మంత్రి హారీష్‌రావు

# యువకుల మధ్య ఘర్షణ.. ఒకరు మృతి

### నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన బేగంపేట పోలీసులు

బేగంపేట అక్టోబరు 22, ప్రభాతవార్త : కుటుంబ సభ్యులను దూషించాడన్న కోపంతో స్నేహితుల మధ్య మాటా మాటా పెరిగి ఒకరు మరొకరిపై గ్రనైట్ రాయితో తలపై దాడి చేయడంతో తలపై తీవ్ర గాయాలైన యువకుడు అక్కడి కక్కడే మృతి చెందిన సంఘటన బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం అర్ధరాత్రి సమయంలో చోటు చేసుకుంది. ఈ సంఘటనలో నిందితుడిని బేగంపేట పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. బేగంపేట ఏసీపీ పృథ్వీధర రావు, ఇన్స్‌పెక్టర్ పి.శ్రీనివాసరావుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మధ్యప్రదేశ్ ఇండోర్ బృందావన్ కాలనీకి చెందిన షేక్ సల్మా, నౌషద్ లు అన్నా చెల్లెలు. బతుకు దెరువు కోసం నగరానికి వచ్చారు. బేగంపేట పరిధిలోని బేకరీలేన్ అన్నానగర్‌లో నివాసం ఉంటున్నారు. వీరిలో సల్మా సెక్యూరిటీ పని చేస్తుండగా నౌషద్ బాలంరాయిలో నవీన్ అనే వ్యక్తి వద్ద సీటు కవర్ల పని చేస్తున్నాడు. నౌషద్ గతంలో నిందితుని తండ్రి వద్ద పనిచేసేవాడని, ఈ సమయంలో నిందితుడు మహ్మద్ యూసఫ్ అతని తండ్రి తనను సూటి పోటి మాటలతో వేధింపులకు గురిచేస్తుండటంతో అతని వద్ద పని మానివేసి బాలంరాయికి చెందిన నవీన్ అనే వ్యక్తితో కల్సి సీటు కవర్ల పని చేసుకుంటున్నాడన్నారు. 21వ తేదీన నౌషద్‌కు యూసఫ్ నుంచి ఎక్కువ సార్లు ఫోన్ కాల్స్ వచ్చాయని, అనంతరం అతను బాలంరాయి కమాన్ వద్దకు రావాలంటూ నిందితుడు ఫోన్ చేయడంతో అక్కడికి వచ్చాడన్నారు. ఈ సమయంలో గతంలో గంజాయి సేవిస్తుంటాడని, తాగుబోతు అని చెప్పిన మాటలతో కోపం పెంచుకున్న నిందితుడు నవీన్‌పై గొడవకు దిగడంతో పాటు బండరాయితో అతని తలపై కొట్టాడన్నారు. ఇదే సమయంలో అడ్డుకునేందుకు నౌషద్ (36) వెళ్లడంతో నిందితుడు అతనిపై గ్రానైట్ రాయితో తలపై దాడి చేయడంతో తలకు తీవ్ర గాయమైందన్నారు. ఈ విషయాన్ని నవీన్ వెంటనే 100కు డయల్ చేయడంతో బేగంపేట పోలీసులు వెంటనే ఆప్రాంతానికి చేరుకుని అతన్ని రక్షించేందుకు 108కు కాల్ చేసారన్నారు. వెంటనే 108సిబ్బంది ఆ ప్రాంతానికి చేరుకుని పరిక్షించగా నౌషద్ అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ సంఘటనపై మృతుని సోదరి షేక్ సల్మా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుని అరెస్ట్ చేసినట్లు తెలిపారు.



హత్య కేసులో నిందితుడిని మీడియా ఎదుట హాజరు పర్చిన పోలీసులు

## పరిశుభ్రతను పాటించి, కాలుష్య రహిత భారతంగా మార్చుకుందాం

నార్సింగి, అక్టోబర్ 22 ప్రభాత వార్త : అందరం స్వచ్ఛందంగా పరి శుభ్రతను పాటించి మనదేశంను కాలుష్య రహిత భారతంగా మార్చుకుందామని ఎస్ ఎంపి ఉన్నత పాఠశాల చైర్మ న్ పట్లోళ్ల ప్రభాకర్‌రెడ్డి పేర్కొ న్నారు. శనివారం బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని ఎస్ఎంపి పాఠశాలలో న్యూఢిల్లీకి చెందిన ప్రతినిధులు వచ్చి స్వచ్ఛతాకే దో రేంజ్ అనే కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా న్యూఢిల్లీ ప్రతినిధి సుమిత్ మాట్లాడుతూ విద్యార్థులకు పరిశుభ్రత, కాలుష్యం, చెత్త వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఆకుపచ్చ,నీలం రంగు డబ్బాలు చూపించి వీటిల్లో తడి,పొడి చెత్తలు వేరు చేసి చెత్తరిక్షాలలో వేయాలని సూచించారు. అప్పుడు తడి చెత్త నుంచి సహజ ఎరువులు, పొడి చెత్తను రీసైక్లింగ్ చేసుకునే వీలు ఉంటుందన్నారు. అనంతరం ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ మనదేశం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఇందుకు మనమంతా గర్వపడాలని సూచించారు. పాలిథిన్ కవర్లు, ప్లాస్టిక్ వస్తువుల వాడకంను మనమంతా స్వచ్ఛందంగా మానుకుందామని పిలుపు నిచ్చారు. మనం వాడి పడేసిన కవర్లు, గ్లాసులు, ప్లేట్లు భూమి, గాలి, నీటిని కాలుష్య పరుస్తున్నాయన్నారు. నదులు, సముద్రాలలోని జలచరాలు ఈ కవర్లు తిని మృతిచెం దుతున్నాయన్నారు. భావి భారత పౌరులంతా చెత్త, పాలిథిన్ కవర్లు, ప్లాస్టిక్ వస్తువుల వాడకంను పూర్తిగా దూరం పెట్టాలని సూచించారు. ఆరోగ్యకరమైన, అభివృద్ధి చెందిన భారతావని ఏర్పాటులో మనమంతా భాగస్వాములవుదామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఎంపి పాఠశాలలో పారిశుద్ధ్యంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొన్న విద్యార్థులు

## పూల వాసనతో గుబాళిస్తున్న గుడిమల్కాపూర్ మార్కెట్



గుడిమల్కాపూర్ పూల మార్కెట్‌లో రాశులుగా పోసి పూలను విక్రయిస్తున్న దృశ్యం



| పూల పేర్లు | ధరలు |
|---|---|
| బంతి | రూ. 20 నుంచి రూ.50 |
| చామంతి | రూ. 40 నుంచి రూ.100 |
| గులాబి | రూ. 150 నుంచి రూ.200 |
| టైగర్ గులాబి | రూ. 120 నుంచి రూ.180 |
| మల్లె మొగ్గలు | రూ. 240 నుంచి రూ.360 |
| కనకాంబరాళ్లు | రూ. 400 నుంచి రూ.600 |
| లిల్లిపూలు | రూ. 40 నుంచి రూ.60 |

మెహిదీపట్నం, అక్టోబర్ 22 ప్రభాతవార్త : దీపా వళి పండగ సందర్భంగా గుడిమల్కాపూర్ పూల మార్కె ట్ వినియోగదారులతో కిటకిటలాడుతుంది. మార్కెట్ అంతా పూల వాసనతో గుబాళిస్తుంది. దీంతో మార్కెట్ ముందు ట్రాఫిక్ సమస్య తీవ్రరూపం దాల్చింది. తెలం గాణతో పాటు ఇతర రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్నాటక, మహారాష్ట్రల నుంచి కూడా మార్కెట్‌కు పెద్ద మొత్తంలో పూలు వచ్చాయి. శనివారం 1,336.క్విం టాళ్ల పూలు రాగా అందులో 740.క్వింటాళ్లు బంతి పూలు ఉన్నాయని మార్కెట్ అధికారులు తెలిపారు. వాణిజ్య, వ్యాపార కేంద్రాలతో పాటు ఇళ్లల్లో సైతం ప్రజలు తప్పకుడా దీపావళి వేడుకల సందర్భంగా లక్ష్మీదేవికి ప్రత్యేక పూజ లను పూలతోనే చేయనుండడంతో ఒక్కసారిగా పూలకు డిమాండ్ పెరిగింది. దీంతో వ్యాపా రులు రెం డు చేతులా లాభాలను ఆర్జిస్తు న్నారు. ఆరుగాలయం కష్టపడ్డ రైతుల నుంచి తక్కువ ధర కే పూలు కొని రెండు,మూడింతలు అధికంగా వినియోగదారులకు మద్యనున్న వ్యాపారులు అమ్ముతున్నారు. అటు రైతులు, ఇటు వనియోగదారులు ఇరువరూ వ్యాపారుల చేతివాటంతో నష్టపోతున్నారు. పూల ధరలు ఆది,సోమ వారాలలో మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ అధికారులు తెలిపారు.

## సంజీవయ్య పార్కు సమీపంలో యువకుడి హత్య



బేగంపేట, అక్టోబరు 22, ప్రభాతవార్త : నెక్లెస్ రోడ్డు సంజీ వయ్య పార్కు థ్రిలసిటి ఎదు రుగా శుక్రవారం అర్ధరాత్రి సమ యంలో ఓ యువకుడిని గొంతు కోయడంతో తీవ్ర రక్తస్రావమై జమాల్ ఖురేషి (21) అక్కడి కక్కడే మృతి చెందిన సంఘటన రాంగోపాల్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఈ సంఘటనపై పోలీసులు మృతుని తల్లి ఫరీదాబేగం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. సైదాబాద్ మాదన్నపేట శ్రీనగర్ కాలనీకి చెందిన ఫరీదా బేగంకు నలుగురు సంతానం. వారిలో పెద్ద కుమార్తె ఫరీదాబేగం రెండు సంవత్సరాల క్రితం ఫిట్స్‌తో చనిపోయింది. మిగిలిన వారు ఎండి ఖురేషి(24), ఆఫ్రీన్‌బేగం(23), జమాల్ ఖురేషి(21) ఉన్నారు. ఒక ఏడాది క్రితం జమాల్‌ఖురేషి బేగంపేట పాటిగడ్డకు చెందిన ఓ యువతిని ప్రేమ వివాహం చేసుకుని ఇంట్లో నుంచి వెళ్లిపోయాడన్నారు. ఈ సమయంలో 2నెలల పాటు షాహీన్ నగర్‌లో వారిద్దరూ నివాసం ఉంటున్న విషయం తెలుసుకున్న జమాల్ ఖురేషి తల్లి తండ్రులు ఇరువురిని ఇంటికి తెచ్చుకుని వివాహం జరిపించారు. ఈ సమయంలో ఖురేషి మద్యానికి బానిసవడంతో భార్యా భర్తల మధ్య గొడవలు జరిగేవన్నారు. ఈ క్రమంలో జమాల్ ఖురేషి భార్య తన పుట్టిల్లు అయిన బేగంపేట లోని పాటిగడ్డకు వెళ్లిందన్నారు. ఈ సమయంలో మృతుడు తన భార్య వద్దకు వెళ్లి వస్తుండే వాడన్నారు. అయితే మృతుడు మద్యానికి బానిసవడం తన సోదరిని తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తుండటంతో మృతుని బావ మరిది రిజ్వాన్ కు మృతునికి మధ్య కొంత మనస్పర్థలు వచ్చాయని, ఈ క్రమంలో అతను తన కుమారుదుని ఇలా చేసి ఉండవచ్చన్న అనుమానాన్ని మృతుని తల్లి ఫరీదాబేగం పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. ఈ సంఘటనపై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# జనహృదయ నేత నాయిని

**చిక్కడపల్లి అక్టోబరు 22, ప్రభాతవార్త :** పేదల ఆశాజ్యోతి, కార్మిక నేత, తెలంగాణ తొలి హోం మంత్రి నాయిని నర్సింహారెడ్డి అని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. జిహెచ్ఎంసి స్థాయిసంఘం పూర్వ సభ్యుడు వి.శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం బాగ్‌లింగంపల్లిలోని లంబాడితండలో రాష్ట్ర తొలి హోంమంత్రి నాయిని నర్సిహారెడ్డి ద్వితీయ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ముఠాగోపాల్, ఎన్ఎన్ఆర్ ఫౌండేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి.సమతా రెడ్డి, నాయిని దేవేందర్‌రెడ్డి, టిఆర్ఎస్ రాష్ట్ర నేత ఎంఎన్.శ్రీనివాస్‌రావులతో కలిసి నాయిని నర్సింహారెడ్డి విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించి ప్రసంగించారు. ఎంఎన్.శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్మికుడు నేత నాయిని నర్సింహారెడ్డి అని గుర్తుచేశారు. రోజుకు 24 గంటల పాటు ప్రజాక్షేత్రంలో ఉన్న నేత నాయిని అని కొనియాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదానం, సేవా కార్యక్రమాలను ఫౌండేషన్ అధ్యక్షురాలు సమతారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నేతలు సిరిగిరి శ్యామ్, సిరిగిరి కిరణ్, రేషం మల్లేష్, పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి మన్నె దామోదర్‌రెడ్డి, నేతా శ్రీనివాస్ ముచ్చకుర్తి ప్రభాకర్, వి.కళ్యాణ్‌నాయక్, రమేశ్‌రెడ్డి, కార్తీక్‌యాదవ్, కల్పన, మల్లేష్‌యాదవ్, జావీద్, బస్తీ నాయకులు బాలునాయక్, మున్నానాయక్, దేవేందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



నాయిని విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్, శ్రీనివాస్‌రెడ్డి, సమతారెడ్డి, ఎంఎన్.శ్రీనివాసరావు

**పేదలకు అన్నదానం :** బాగ్‌లింగంపల్లిలోని లంబాడితండలో రాష్ట్ర తొలి హోంమంత్రి నాయిని నర్సిహారెడ్డి ద్వితీయ వర్ధంతి వేడుకలను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన అన్నదానం ఎన్ఎన్ఆర్ ఫౌండేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి.సమతారెడ్డి, నాయిని దేవేందర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో సిరిగిరి శ్యామ్, సిరిగిరి కిరణ్, రేషం మల్లేష్, నేతా శ్రీనివాస్, కార్తీక్‌యాదవ్, మల్లేష్‌యాదవ్, బస్తీ నాయకులు బాలునాయక్, మున్నానాయక్, దేవేందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలు ఉన్నత చదువులు చదువుకోవాలి

## - ఎమ్మెల్యే సాయన్న

**కంటోన్మెంట్, అక్టోబర్ 22, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సాంఘీక సంక్షేమ కళాశాలలు పేదల ఇళ్లల్లో ఆణి ముత్యాలను తయారు చేస్తుందని కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న అన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గానికి సంబంధించిన మహిళా డిగ్రీ, పీజీ కళాశాల ప్రస్తుతం మేడ్చల్ జిల్లా అవుశాపూర్ లో కొనసాగుతున్న టీఎస్‌డబ్ల్యుఆర్‌డీ అండ్ పీజీ కళాశాలలను సందర్శించిన ఎమ్మెల్యే సాయన్న వివిధ పోటీల్లో టాప్ 10లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థినిలకు ఎమ్మెల్యే సాయన్న బహుమతులు అందజేశారు. ఆడపిల్లలు ఉన్నత చదువులు చదువుకొని దేశానికి ఘనమైన కీర్తి ప్రతిష్టలు సంపాధించాలనే దృఢ సంకల్పంతోనే ముఖ్యమంత్రి కేసీఆర్ సోషల్ వెల్ఫేర్ పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేశారని తెలిపారు. రాష్ట్రంలోనే మొదటి హ్యూమన్ సైన్స్ కళాశాల తన నియోజకవర్గం పరిధిలో ఉండడం గర్వంగా ఉందని ఆయన అన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సాయన్న

# ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పది

## - డా. మందా జగన్నాథం

**కంటోన్మెంట్, అక్టోబర్ 22, ప్రభాతవార్త :** ఉపాధ్యాయ వృద్ధి ఎంతో గొప్పదని డా. మందా జగన్నాథం పేర్కొన్నారు. ఆలిండియా క్రిష్టియన్ కౌన్సిల్ ఆద్వర్యంలో ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులతో పాటు సన్మానం చేశారు. అనంతరం మందా జగన్నాదం మాట్లాడుతూ విధ్యార్థులకు ప్రపంచాన్ని పరిచయం చేసేదే ఉపాధ్యాయులన్నారు. ఈ సందర్భంగా టీచర్స్ వృత్తిలో ఉంటూ నిబద్దతతో పని చేసిన వారిని సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా క్రిష్టియన్ ఫె డరేషన్ జాతీయ అధ్యక్షులు బిషప్ గద్దపాటి విజయరాజు, హైకోర్టు న్యాయవాది వెంకటేశ్వరి, ఏఐసీ ఎఫ్ జాతీయ నాయకులు బిషప్ డా. ఎ.జాకబ్ శ్యాముల్, ఏకే గిడియోన్ బాబు, దేవీడ్ కదారి,ప్ర సంగి, అబ్రహం, అహోరోన్, జాన్ సుందర్ రాజ్, ప్రవీణ్, వనితా, అలెగ్జాండర్, జయశ్రీ, టైటస్ తధితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులతో డా. మందజగన్నాదం

# పాతనగరంలో భారత్ జోడో యాత్ర రూట్ మ్యాప్‌ను పరిశీలించిన రేవంత్ రెడ్డి

**చార్మినార్, అక్టోబరు 22, ప్రభాతవార్త :** కాంగ్రెస్ అగ్రనేత,ఎంపీ రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర నవంబర్ నెలలో పాతబస్తీకి చేరుకోకున్న సందర్భంగా శుక్రవారం రాత్రి టిపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి చార్మినార్ పరిసర ప్రాంతాలలో రూట్ మ్యాప్‌ను పరిశీలిం చారు. లాడ్ బజార్, చార్మినార్ పరిసర ప్రాంతాలలో ఎంపి రేవంత్ రెడ్డి కాలి నడకన కాంగ్రెస్ నాయకులతో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో జాతీయ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మందడి అంజన్ కుమార్ యాదవ్‌పాల్గొన్నారు. కాగా చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మి మందిరంలో టిపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



భాగ్యలక్ష్మి మందిరంలో పూజలో పాల్గొన్న రేవంత్‌రెడ్డి

## తెలంగాణలో ఉద్యోగులకు పాత పెన్షన్‌స్కీంను అమలుచేయాలి : టీ జెఎసీ

**నాంపల్లి, అక్టోబరు 22, ప్రభాతవార్త :** రాష్ట్రంలో రాష్ట్ర, పబ్లిక్‌రంగ సంస్థలు, విశ్వవిద్యా లయాల అధ్యాపకులకు పాత పెన్షన్ స్కీంను అమలు చేయాలని, 2004 ఏప్రిల్‌లో నిలిపివేసిన ఈ స్కీంను పునరుద్ధరించాలని, ఉద్యోగులకు పెన్షన్ నిలిపివేయడంతో ఉద్యోగ విరమణ తర్వాత చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని టీ జెఎసీ ఆవేదన వ్యక్తపరిచింది. రాజకీయ నాయకులు గత 5 సంవత్సరాలు ప్రజాప్రతిని ధులుగా ఉంటే పెన్షన్‌ను అమలుచేస్తూ, ఉద్యోగులకు నిలిపివేయడం సమంజసం కాదని, పంజాబ్‌లో ఇటీవల పాత పెన్షన్‌ను పునరుద్ధరించిందని, తెలంగాణ ప్రభుత్వం కూడా పాత పెన్షన్ స్కీంను అమలులోకి తేవాలని టీజెఎసి కోరింది. టీజెఎసి ఛైర్మన్ ఇటికాల పురుషోత్తం, కోఆర్డినేటర్ ఎం.వేణు, హైదరాబాద్ జిల్లా ఛైర్మన్ శ్రీరాం శివకుమార్, సత్యం పాల్గొన్నారు.

IN THE COURT OF HON'BLE FIRST ADDITIONAL SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT : L.B.NAGAR
I.A.No. 528 of 2021
In
O.S.No. 1483 of 2015
BETWEEN
**Smt. P.Balamani** W/o Srihari, Aged: 56 years, Occ: Service, Resident of Flat No.6, Gayatrinagar, Opposite Huda Complex, Kothapet, Saroornagar. ...Petitioner/Plaintiff
And
**1. P.Balamani D/o Dasaiah and 5 others. ...Respondent/Defendant/ Proposed Defendant**
To,
**5. M.Vasumathi** W/o Late Srinivas Reddy, Age: Major, Occ: House hold, R/o 3-158, Badangpet Village, Balapur Mandal, Ranga Reddy District
The above Petition is filed Under Order 22 Rule 4 to implead the Respondent No.6 as Defendant No.6 in the suit and the court summons sent to you returned unserved. The suit is finally posted on 03.11.2022 for your appearance in person or through pleader. You are directed by the Court to appear in person or through authorized pleader on 03.11.2022 at 10.30 a.m and in default the Hon'ble Court will decide the case exparte.
BY THE ORDER OF THE COURT
**Sd/- B. RAMANA MURTHY**
**Advocate**
#10-6-95, Road No.2, Brindavan Colony, Near Old Registrar Office, Saroornagar, Hyd-35, Cell: 9440424507, 9908679966

# గుజరాతీ వీధిలో పారుతున్నడ్రైనేజీ

**అఫ్జల్‌గంజ్, అక్టోబర్ 22, ప్రభాతవార్త :** ఒక వైపు దీపావళి పండుగ సమీపిస్తుండంతో మరోవైపు కోఠి గుజరాతీ వీధిలో గత నాలుగు రోజులుగా డ్రైనేజీ మురికినీరు ప్రవహిస్తున్నప్పటికి సుల్తాన్‌బజార్ జలమండలి అధికారులు, సిబ్బంది ఏ మాత్రంపట్టించుకోవడంలేదని వ్యాపారులు ఆరోపిస్తున్నారు. మురికినీరు డ్రైనేజీలనుంచి రహదారులపై పారుతున్న విషయాన్ని జలమండలి సివరేజ్ విభాగానికి ఫిర్యాదు చేసినప్పటికి పట్టించుకోవడంలేదని స్థానిక వ్యాపారులు తెలిపారు. దీపావళి పండుగ రోజున పూజలు చేసుకునేందుకుగా ఇబ్బందిగా మారేఅవకాశాలు ఉన్నట్లు వ్యాపారులు, స్థానికులు వాపోతున్నారు. దీనికి తోడు. మురికినీరు రహదారుల ప్రవహిస్తుండడంతో వాహనదారులు, ఇబ్బందులకు గురవుతున్నట్లు చెప్పారు. ఇప్పటికైనా జలమండలి, సివరేజ్ బోర్డు అధికారులు, సిబ్బంది సకాలంలో స్పందించి పనులు చేపట్టాలని కోరుతున్నారు.



గుజరాతీ వీధిలో పారుతున్న డ్రైనేజీ మురికినీరు

# రంగస్థల రంగానికే తలమానికం కెఎల్ నాటక రచనలు

## - తెలంగాణ ప్రభుత్వ డా. కె.వి.రమణాచారి

**నాంపల్లి, అక్టోబరు 22, ప్రభాతవార్త :** తెలంగాణ నాటక రచయితలు దండలు వేసుకోరు, దండోరా వాయించుకోరు, సన్మానాలు చేసుకోరు... తమ గొప్పదనం బహిరంగా చెప్పుకోరు.. వారి కృషి ద్వారానే ఎదుటివారు గుర్తించి చెప్పుకోవాల్సి వస్తోందని, ఇలా నిమ్మలంగా ఉండే తెలంగాణ వారి గురించి పట్టించుకొని కెఎల్ నర్సింహారావు నాటిక నాటకాల గొప్పదనాన్ని సమాజానికి, నాటకరంగానికి తెలపాలన్న సదుద్దేశంతో కెఎల్ స్మారక నాటికోత్సవాల నిర్వహణతో ముందుకెళుతున్న నిర్వాహకులను అభినందించిన తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి, కెఎల్ నాటక రచనలు రంగస్థల రంగానికే తలమానికమని, అలనాడు గ్రామాల్లో కెఎల్ నాటకాల ప్రదర్శనా వేదిక వద్ద నేలమీద కూర్చొని భారత పూర్వ ప్రధాని పి.వి. నరసింహారావు తిలకించడం గర్వకారణమని స్పష్టం చేశారు. కెఎల్ నర్సింహారావు శతజయంతి ప్రారంభోత్సవ ఉత్సవాన్ని హైదరాబాద్‌లో నిర్వహించి, సంవత్సరమంతా కనీసం 4 ప్రాంతాల్లో ఆయన నాటికలు, నాటకాలు ప్రదర్శింపజేసి, శతజయంతి ముగింపును హైదరాబాద్‌లోనే నిర్వహిస్తే అప్పుడే ఆయనకు మనం సమర్పించే నిజమైన నివాళి అని కె.వి.రమణాచారి స్పష్టం చేస్తూ నిర్వా హకులకు తగుయేర్పాట్లు చేయాలని సూచించారు. సారిపల్లి కొండలరావు ఫౌండేషన్, తెలంగాణ రాష్ట్ర నాటక సమాజాల సమాఖ్య సంయుక్త ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నం దమూరి తారక రామారావు కళామందిరంలో శుక్రవారం నుంచి జరుగుతున్న తొలి మాండలిక నాటక రచయిత కోదాటి లక్ష్మీనర్సింహారావు స్మారక నాటికోత్సవాలు జరుగుతున్నాయి. సారిపల్లి కొండలరావు సభాధ్యక్షతన, ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి. రమణాచారి, విశిష్ట అతిథులు డా. కోట్ల హనుమంతరావు, డా. జె.వి జయకుమార్, డా. ఎం.పురుషోత్తమాచార్య, తడకమళ్ల రాంచందర్, లంకా లక్ష్మీనారాయణ కలిసి జ్యోతిప్రకాసనంచేసి ప్రసంగించారు. కె.ఎల్. స్మారక నాటికోత్సవాల్లో మొదటిరోజు కోమలి కళాసమితి నల్గొండ వారి సమర్పణ, తులసీ బాలకృష్ణ రచన, డా. గోవాడ వెంకట్ దర్శకత్వంలో రూపొందిన 'అన్నట్టు మనం మనుషులం కదూ!' నాటిక ప్రదర్శన ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది.



ప్రసంగిస్తున్న డా. కె.వి.రమణాచారి, కొండలరావు





ఇందిరాపార్కులో భారత్ సేవాశ్రమసంఘ్ ఆధ్వర్యంలో పేదలకు దీపావళి సందర్భంగా చీరలు, బట్టలు పంపిణీ చేస్తున్న ఆర్‌పి శ్రీనివాస్, స్వామి వెంకటేశ్వరానందా, స్వామి సిదార్ధనందా, స్వామి ప్రమోగ్మనందా

# నూతన మ్యాన్‌హోళ్ళ ఏర్పాటు

## - కార్పొరేటర్ పావనీ వినయ్‌కుమార్

**చిక్కడపల్లి, అక్టోబరు 22, ప్రభాతవార్త :** గాంధీనగర్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో శిథిలావస్థకు చేరుకున్న వాటిస్థానంలో కొత్తవాటిని ఏర్పాటు చేయాలని నిర్ణయించిన ట్లు స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్‌కుమార్ అన్నారు. శనివారం డివిజన్ పరిధిలో వివిధ ప్రాంతాలలో హైదరాబాద్ మెట్రోవాటర్‌వర్క్స్, సీవరేజ్ బోర్డు నుంచి మంజూరు అయిన మ్యాన్‌హోళ్ళను ఏర్పాటు చేస్తున్న పనులను వాటర్‌వర్క్స్ మేనేజర్ కృష్ణమోహన్, ఇన్‌స్పెక్టర్ శంకర్‌లతో కలిసి కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్‌కుమార్‌లు పరిశీలించారు. డివిజన్ వ్యాప్తంగా ఎక్కడెక్కడ సమస్యలు ఉత్పన్నంకాకుండా ప్రమాదకరంగా మ్యాన్‌హోళ్ళను గుర్తించి రక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఇప్పటివరకు బస్తీలు, ప్రధానరహదారుల్లో 90శాతం నూతనంగా మ్యాన్‌హోళ్ళ ఏర్పాటు కార్యక్రమం పూర్తయిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నగర నాయకుడు ఎ.వినయ్‌కుమార్, డివిజన్ బిజెపి అధ్యక్షుడు రత్నాసాయిచంద్, బిజెపి నేతలు శ్రీకాంత్, వివిస్టీ.రాజు, పి.నర్సింగరావు, నవీన్‌కుమార్, ఆనంద్‌రావు తదితరులు పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న ఎ.పావనీ వినయ్‌కుమార్

# ఘనంగా గ్లెన్‌డేల్ అకాడమీ 20ఏళ్ల వేడుకలు

## మూడురోజులు పాటు ఆకట్టుకున్న విద్యార్థుల ప్రద్శనలు

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త :** గ్లెన్‌డేల్ తన 20ఏళ్ల వేడుకలను ఘనంగా నిర్వహించింది. శనివారం నగరంలోని గ్లెన్‌డేల్ అకాడమీలో ద్రిటీ ఆఫ్ లైఫ్ అనే థీమ్‌పై అకట్టుకునే ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమానికి 1200మంది విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులు హాజరై సందడి చేశారు. విద్యార్థులు "గుడ్ టు గ్రేట్ ' ఎదుగుదలను ఒక చెట్టు "ఫ్రమ్ రూట్స్ టూ ఫ్రూట్ "అనే రూపకం ద్వారా విజయవంతం కావడానికి వచ్చిన సవాళ్లు తుఫానులను ఎలా ఎదుర్కోవాలో అనేఅంశంపై ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా అకాడమీ డైరెక్టర్ అంజుమ్ బాబుఖాన్ మాట్లాడుతూ విద్య,ద్వారా జీవితాలను సాధికరత,సుసంపన్నం చేయాలని దాతృత్వ దృక్పథంలో గ్లెన్‌డేల్ సంవత్సరాలుగా పరిణామం చెందిందని అన్నారు. ఈవేడుకల్లో అసిస్టెంట్ డైరెక్టర్ మిను సలూజా, ప్రిన్సిపల్ కమీల, కోమల్ మాథ్యూ తదితరులు పాల్గొన్నారు.



వేడుకల్లో ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థులు



అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న సిఐ బుచ్చయ్య, బాయిస్ టౌన్ ప్రిన్సిపాల్ శౌర్‌రెడ్డి

# రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన

**చార్మినార్, అక్టోబరు 22, ప్రభాతవార్త :** పాతబస్తీ జహనుమా సెయింట్ మార్క్స్ బాయిస్ టౌన్ హైస్కూల్‌లో శనివారం పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరిం చుకుని కాలాపత్తర్ పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణలో పౌరుల పాత్ర అన్న అంశంపై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇన్‌స్పెక్టర్ ఎన్.బుచ్చయ్య మాట్లాడుతూ ప్రజలు తప్పకుండ ట్రాఫిక్ నియమాలు పాటించాలని కోరారు. రోడ్డు ప్రమాదాలపై విద్యార్దులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సెయింట్ మార్క్స్ బాయిస్ టౌన్ హైస్కూల్ ప్రిన్సిపాల్, కాలాపత్తర్ ఎస్ఐలు కె.పర్వతాలు, హెచ్ నరేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# శ్రీ భాగ్యలక్ష్మి మందిరంలో దీపావళి మహోత్సవాలు

**చార్మినార్, అక్టోబరు 22, ప్రభాతవార్త :** చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మి మందిరంలో ఈ నెల 23 నుంచి 27వ తేదీ వరకు ఐదు రోజుల పాటు దీపావళీ మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించటానికి నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. దీపావళీ సందర్భంగా మందిరాన్ని పలురకాల పూలతో అందంగా అలంకరించారు. అక్టోబరు 23న దంతేరస్ పూజ, 24న శుబ్ దీపావళీ పూజ, అదే రోజు రాత్రి 7 గంటలు నుంచి తెల్లవారు జామున 3 గంటలు వరకు అమ్మ వారి ఖజానా పంపిణీ కార్యక్రమాలు ఉంటాయని మందిరంట్రస్టీ శశికళ తెలి పారు. 25వ తేదీన సూర్య గ్రహణం సందర్భం గా తెల్లవారు జామున 3 నుంచి రాత్రి 9 గంటలు వరకు మందిరాన్ని మూసివేసి ఉంచను న్నామని, రాత్రి 9 గంటలకు మందిరాన్ని తిరిగి తెరవనున్నామని తెలియజేశారు. 26వ తేదీన గోవర్దన్ పూజ, 27న భాయి దోజ్ తదితర కార్యక్రమాలు జరుగుతాయని శశికళ తెలిపారు.



# గ్రామీణ వాతావరణం రైతుల సమస్యలకు అద్దంపట్టిన 'తొలకరి' నాటిక

**నాంపల్లి, అక్టోబరు 22, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర నాటక సమాజాల సమాఖ్య, సారిపల్లి కొండలరావు ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ తొలి మాండలిక నాటక రచయిత కోదాటి లక్ష్మీనర్సింహారావు (కెఎల్) 99వ జయంతిని పురస్కరించుకొని నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో మూడురోజులపాటు జరుగుతున్న కె.ఎల్ స్మారక నాటికోత్సవాల రెండవరోజు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య టి.కిషన్‌రావు సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హెచ్.జె. దొర, విశిష్ట అతిథులుగా డా. సంగనభట్ల నర్సయ్య, డా. నిభానుపుడి సుబ్బరాజు, తడకమళ్ళ రాంచందర్‌రావు తదితరులు పాల్గొని గ్రామీణ వాతావరణానికి, రైతుల సమస్యలకు అద్దంపట్టిన ఈనాటి నాటిక మధిర సుమిత్ర యూత్ అసోసియేషన్ సమర్పణలో కె.ఎల్.నర్సింహారావు రచన, ఎన్.సుబ్బరాజు దర్శకత్వంలో తొలకరి నాటిక రూపొందగా అందులో నటించిన నటీనటులను ఘనంగా సత్కరించి నిర్వాహకులను ఎంతగానో అభినందించారు. తడకమళ్ళ రాంచందర్ నటీనటులకు జ్ఞాపికలను అందించి సత్కరించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు ప్రసంగించారు.



నాటికలో ఓ దృశ్యం

# మాదిగలకు 12శాతం రిజర్వేషన్లు కేటాయించాలి

## - పిడమర్తి రవి

**నాంపల్లి, అక్టోబరు 22, ప్రభాతవార్త :** కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఎస్సీ రిజర్వేషన్లను 15 నుండి 17కు, ఎస్టీ రిజర్వేషన్లను 3 నుండి 7శాతానికి పెంచిందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎస్టీల రిజర్వేషన్ల శాతాన్ని పెంచినా ఎస్సీలకు పెంచలేదని, రాష్ట్రంలో అతిపెద్ద కులమైన మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లను కేటాయించాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ డా. పిడమర్తి రవి ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయిన్‌పల్లి వినోద్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ 2014లో చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం రాష్ట్రం లో ఎస్సీ జనాభా 18శాతముందని, ఇప్పటికి అది 20శాతానికి పెరిగిందని, పెరిగిన జనాభాకు అనుకూలంగా రాష్ట్రంలో ఎస్సీలకు 20శాతం రిజర్వేషన్ పెంచాలని, అందులో భాగంగానే మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ పెంచాలని కోరారు.

# ఘనంగా కొమరం భీమ్ జయంతి

**అల్వాల్, అక్టోబరు 22, ప్రభాతవార్త :** గిరిజన పోరాట యోధుడు కొమరం భీమ్ జయంతి వేడుకను ఘనంగా నిర్వహిం చారు. గోల్నాక అల్వాల్‌లోని టిజెఎస్ కార్యాలయం వద్ద మల్కాజిగిరి మెడ్చెల్ జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి దయాకర్ ఆద్వర్యంలో జరిగిన జయంతి వేడుకలో నేతలు పౌరులు పాలు పంచుకున్నారు. కోమరం భీమ్ చిత్ర పటానికి నేతలు కార్యకర్తలు పూలమాలలు సమర్పించడం జరిగింది. గిరిజనులు హక్కులు సాధన కోసం ఉద్యమించిన కోమరం భీమ్ తెలంగాణా ముద్ద బిడ్డని దయాకర్ తెలిపారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం ఆయన నుంచి వచ్చిన సూర్తికి నిదర్శనమని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం మహానీయుని జయంతిని అధికారికంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రవి ముదిరాజ్, విష్ణు పవన్ అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.



జయంతి వేడుకలో నేతలు

# చరిత్ర మరవని యోధుడు కోమురం భీం

## - మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

**తార్నాక, అక్టోబర్ 22, ప్రభాతవార్త :** చరిత్ర మరవని యోధుడు కోమురం భీం అని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య పేర్కొన్నారు. ఉస్మాని యా యూనివర్సిటీ ఎస్సీ, ఎస్టీ, బీసీ మై నార్టీ, డా. బిఆర్ అంబేద్కర్ సెల్స్ సంయుక్తంగా ఓ.యూ పిజిఆర్‌ఆర్‌సిడిఇ హాల్లో కొమురం భీం జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్స య్య మాట్లాడుతూ హక్కుల కోసం పోరా డిన వారి ఆలోచనలను ముందుకు తీసు కెళ్లాలన్నారు. వందేళ్లుగా పాలకులు ఆదివా సీలు, గిరిజనులను మోసగిస్తూనే ఉన్నాయ న్నారు. ఉన్నత విధ్యామండలి చైర్మన్ ప్రొ.లింబాద్రి మాట్లాడుతూ కొమురంభీం పోరాట స్పూర్తి తెలంగాణకు ఆదర్శం అన్నారు. అనంతరం వైస్ చాన్సలర్ ప్రొ. రవీందర్ యాదవ్ మాట్లాడుతూ ఆదివాసులు, మూల వాసుల హక్కుల కోసం పోరాడిన కొమురం భీం ఆలోచనలపై లోతైన అధ్య యనం జరగాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మినారాయణ, అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జాతీయ అధ్య క్షులు పి.వి రమణ, ట్రైకార్ జీఎం శంకర్ రావు, ఎస్సీ,ఎస్టీ సెల్ డైరెక్టర్ ప్రొ. మంగు నాయక్, బీసీ సెల్ డైరెక్టర్ డా. చలమల వెంకటేశ్వర్లు, ఆదివాసీ స్టూడెంట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బట్ట వెంకటేశ్వర్లుతో పాటు పలువురు విధ్యార్థులు ఆదివాసీలు పాల్గొన్నారు.



డోలు వాయిస్తున్న పొ. రవీందర్ యాదవ్

# నవంబరు 12న జరిగే లోక్‌అదాలత్ విజయవంతం చేయాలి

## - సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైశ్వాల్



సమావేశంలో పాల్గొన్న పాపిరెడ్డి, కుశ, దుర్గాప్రసాద్, భూపాల్, రాధిక జైశ్వాల్

**హైదరాబాద్ (నాంపల్లి), అక్టోబరు 22 ప్రభాతవార్త :** మెట్రోపాలిటన్ న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ ఆధ్వర్యంలో నవంబరు 12 శనివారం జరుగబోయే జాతీయ లోక్‌అదాలత్ విజయవంతానికి మెట్రోపాలిటన్ న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్, సెషన్స్ జడ్జి పాపిరెడ్డి, ఒకటవ అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి కుశ, చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ దుర్గాప్రసాద్‌ల నేతృత్వంలో మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్టు యూనిట్, మనోరంజన్ కాంప్లెక్స్ యూనిట్ జ్యుడీషియల్ ఆఫీసర్లు, పోలీసు ఆఫీసర్లు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో మెట్రోపాలిటన్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సమావేశ మందిరంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేసినట్లు మెట్రోపాలిటన్ న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైశ్వాల్ తెలిపారు. ఈ సమావేశంలో సెషన్స్ జడ్జి పాపిరెడ్డి మాట్లాడుతూ నవంబరు 12న జరగబోయే జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం అయ్యేలా ప్రతీఒక్కరూ కృషిచేయాలని కోరారు. సెషన్స్ జడ్జి కుశ మాట్లాడుతూ అన్ని శాఖలు ఒకచోట సమావేశమవ్వడం, ఏమైనా సమస్యలుంటే పరిష్కరించుకో వాలన్నారు. మేజిస్ట్రేట్ దుర్గాప్రసాద్ ప్రసంగిస్తూ లోక్‌అదాలత్ విజయవంతమవ్వడానికి పోలీసుల సహకారం చాలా అవసరమని, ప్రతీఒక్క జ్యుడిషియల్ ఆఫీసర్ వారివారి కోర్టు పరిధిలో ఉన్న పోలీసు వారితో సమావేశం ఏర్పాటు చేసుకొని కేసులు పరిష్కారమయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్/ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ రాంరెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్/ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ ప్రాసి క్యూషన్ శైలజ, జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ డా. భూపాల్, జ్యుడిషి యల్ ఆఫీసర్లు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, అన్ని జోన్ల డిప్యూటీ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎన్‌జె ఆసుపత్రి వద్ద అన్నదానం

**గన్‌ఫౌండ్రి :** టిఎన్‌జిఒ యూనియన్, అసద్‌అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఎం.ఎన్.జె క్యాన్సర్ ఆసుపత్రి వద్ద రోగులకు సహాయకులకు డాక్టర్, సేవరత్నా, టిఎన్‌జిఒ అధ్యక్షులు ఎస్.ఎం. ముజీబ్‌హు స్సేనీ అన్నదానం చేశారు. ఆసుపత్రి యూనిట్ అధ్యక్షులు శివకు మార్, సల హదారులు ఉస్మాన్‌అలీ, రామకృష్ణరెడ్డి, ఎ.పి.ఆర్.ఓ వహీద్, ముసాఫ్తా షరీఫ్ పాల్గొన్నారు.



# కొనుగోలు దారులతో కిటకిటలాడుతున్న బాణాసంచా షాపులు

**నార్సింగి, అక్టోబర్ 22, ప్రభాతవార్త :** వెలుగుల పండగ దీపావళి సందర్భంగా బాణాసంచా దుకాణాలు కొనుగోలు దారులతో కిటకిటలాడుతున్నాయి. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ ఎగబడి టపాసులు కొనుగోలు చేస్తున్నారు. గండిపేట్ మండల పరిధిలోని హైదర్షాకోట్, బండ్లగూడ, నార్సింగి, మణికొండ, పుప్పాలగూడ గ్రామాలలో పెద్ద సంఖ్యలో బాణాసంచా షాపులు వెలిశాయి. పీరంచెరువు, కిస్మత్‌పూర్, బండ్లగూడ, మణికొండ, నార్సింగి, గౌలిదొడ్డి, హైదర్షాకోట్ గ్రామాలలో సైతం హోల్‌సెల్ దుఖాణాలు పెద్ద ఎత్తున వెలిశాయి. హైదర్షాకోట్‌లోని అన్ని రకాల పటాకులు కేజీల చొప్పున విక్రయిస్తున్నారు. ఏ రకమైన పటాకులు తీసుకున్నా కేజీకి కేవలం రూ.799కే ఇస్తుండడంతో వినియోగదారులు ఎగబడుతున్నారు. చుట్టు పక్కల కాలనీలకు చెందిన రీటేలర్స్, ప్రజలు ఇక్కడి నుంచే పెద్ద సంఖ్యలో తీసుకెళ్తున్నారు. సాధారణ ప్రజలకు అందుబాటులోనే పటాకుల ధరలు ఉండడం, కేవలం రూ.1,500 ఖర్చు చేసినా బ్యాగు నిండా పటాకులు వస్తుండడంతో వినియోగదారులు ఎగబడుతున్నారు. లక్ష్మీ బాంబులు, సుతిలీ బాంబులు, తారాజువ్వలు, మిర్చీ పటాకులు, ఇలా అన్ని రకాల పటాకులు ఇక్కడ తక్కువ ధరకే లభిస్తున్నాయి. ఈ షాపు నిర్వాహకులు రాంప్రసాద్‌లు మాట్లాడుతూ నాణ్యమైన బాణాసంచాను శివకాశీ నుంచి తీసుకువచ్చామని, సాధారణ ప్రజలకు అందుబాటులో ఉండేలా కేవలం రూ.799.కే కిలో చొప్పున అన్ని రకాల పటాకులను అమ్ముతున్నామన్నారు. ప్రజలు బాణాసంచాను పేల్చే సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలను సైతం వివరిస్తున్నామని, కరపత్రాల ద్వారా ప్రచారం చేస్తున్నామని వివరించారు. మొత్తంమీద బాణాసంచా దుకాణాలు వినియోగదారులతో కిటకిటలాడుతున్నాయి.



హైదర్షాకోట్‌లోని ఎస్ఎంపి పాఠశాల ముందున్న హోల్‌సెల్ షాపులో పటాకులు కొంటున్న వినియోగదారులు

# లారీ యజమానుల, డ్రైవర్ల ఆత్మీయ సమ్మేళనం

## పేదరికమే ప్రతిపాదికగా సంక్షేమ పథకాల అమలు : మంత్రి కెటిఆర్



లారీ ఓనర్స్ యజమానుల, డ్రైవర్ల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి కెటిఆర్ చిత్రంలో ఇతర మంత్రులు

**తుర్కయాంజాల్, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలోని మన్నెగూడలో నిర్వహించిన లారీ యజమానుల, డ్రైవర్ల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధే కులం, సంక్షేమమే మతం, జనహితమే మన అభిమత మనే దిశగా ముందుకు వెళుతన్నామని స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడాలేని సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలవుతున్నాయని, పేదరికమే ప్రతిపాదికగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. పరిశ్రమలకు, వ్యవసాయానికి, గృహ వినియోగానికి 24 గంటల కరెంట్, కరెంట్, తాగునీటి సమస్యలు, దశాబ్దాల నుంచి ఉన్న ఫ్లోరోసిస్ వ్యాధిని రూపుమాపామని పేర్కొన్నారు. కాళేశ్వరం కట్టామని, పాలమూరు పనులు వేగంగా కొనసాగుతున్నాయని, నేడు మూడున్నర కోట్ల ధాన్యం ఉత్పత్తి చేస్తున్నామన్నారు. ప్రపంచంలో ఉన్న నగరాలను దాటుకొని, మన హైదరాబాద్‌కు వరల్డ్ గ్రీన్ సిటీ అవార్డు వచ్చిందని ఇది కదా తెలంగాణ దమ్ము అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం నియోజక వర్గ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ కొత్తకుర్మా సత్తయ్య, రంగారెడ్డి జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు వంగేటి లక్ష్మారెడ్డి, తెలంగాణ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రాజేందర్‌రెడ్డి, బూడిద నందారెడ్డి, ఎస్.కె చాంద్ పాషా, యాదయ్యగౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వ్యాపారం వల్లే లైంగిక వేధింపులు : గట్ల రవీంద్ర



అసోసియేషన్ సమావేశంలో మాట్లాడుతున్న గట్ల రవీంద్ర

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** విద్యాశాఖ నిబంధనలను పాతరేసి విద్యావ్యాపారం చేస్తున్నందువల్లే బాలికలపై పాఠశాలల్లో లైంగిక వేధింపులు జరుగుతున్నాయని తెలంగాణ స్టూడెంట్స్ పేరెంట్స్, టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గట్ల రవీంద్ర(హైటెక్ రామ్) ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్కేపురంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బంజారాహిల్స్ బిఎస్‌డి డిఏవి పాఠశాలలో ఎల్కేజీ బాలికపై లైంగిక వేధింపులు జరగడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల్లో విద్యార్థినులపై లైంగిక వేధింపులు తరచుగా జరుగుతున్నప్పటికీ రాష్ట్ర విద్యాశాఖ ఏం చేస్తుందని ఆయన ప్రశ్నించారు. డిఏవి పాఠశాల గుర్తింపును మంత్రి సబితాఇంద్రారెడ్డి రద్దు చేయడాన్ని హర్షిస్తున్నామన్నారు. డిఏవి పాఠశాల గుర్తింపును రద్దు చేయడం వల్ల మిగతా విద్యార్థుల పరిస్థితి దయనీయంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రుల సందేహాలను నివృత్తి చేసే బాధ్యత ఎవరు తీసుకుంటారని ఆయన ప్రశ్నించారు. పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు సిబ్బంది పరిస్థితి ఏమిటని ప్రభుత్వాన్ని నిలదీశారు. లక్షలాది రూపాయలు వెచ్చించి మంచి విద్య కోసం ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలకు పంపిస్తే విద్యార్థులకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి సంఘటనలకు పెట్టుబడిదారీ వ్యవస్థ కారణమని అటువంటి కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సందీప్‌అగర్వాల్, శశికాంత్, లక్ష్మణ్, రాజు, చంద్రు పాల్గొన్నారు.

# ఆధిపత్య పోరుతో కుంటుపడుతున్న అభివృద్ధి : శూరకర్ణారెడ్డి

**సరూర్‌నగర్, అక్టోబర్ 22 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కొన్ని నెలల నుండి మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో అభివృద్ధి కుంటుపడుతున్నదని బిజెపి యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామిడి శూరకర్ణారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన నేతలమధ్య జరుగుతున్న ఆధిపత్య పోరు ఫలితంగా సమస్యలు పరిష్కారం కాక అభివృద్ధికి ఆటంకం కలుగుతున్నదని ఆయన అన్నారు. టిఆర్ఎస్‌కు చెందిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, కాంగ్రెస్‌కు చెందిన కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డిల మధ్య అంతర్గతంగా జరుగుతున్న ఆధిపత్య పోరు వల్ల కార్పొరేషన్‌లో అభివృద్ధి కుంటు పడుతుందని ఆయన ఆరోపించారు. గత ఆరు నెలలగా బడ్జెట్ విడుదల కావడం లేదనీ పాలకవర్గం ఆమోదించిన బడ్జెట్‌ను విడుదల చేయడంలో అధికారులు సైతం నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన విమర్శించారు. దీని ఫలితంగా కార్పొరేషన్‌లోని అల్మాస్‌గూడలో నిలిచిపోయిన రూ.24కోట్ల విలువ చేసే ట్రంక్‌లైన్ పనులు నిలిచిపోయాయని ఆయన విచారం వ్యక్తం చేశారు. సంబంధిత కాంట్రాక్టర్ పనులు అర్ధాంతరంగా వదిలేయడం వల్ల ఎక్కడి పనులు అక్కడే నిలిచాయనీ దీంతో డ్రైనేజీ, వరద నీరు, చెరువుల సమస్యలు తీరడం లేదనీ దీంతో ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారని వెల్లడించారు. డివిజన్‌లో రోడ్లపై నిత్యం ప్రవహిస్తున్న మురికి నీరు, రహదార్లల్లో పేరుకుపోయిన నాచు వల్ల వాహనదారులు, పాదచారుల ఇబ్బందులకు గురవుతూ ప్రమాదాలకు గురవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయం కొరవడం వల్లే పనులు ముందుకుసాగడం లేదనీ అయితే ప్రజల ఇబ్బందుల దృష్ట్యా అభివృద్ధి పనులు సజావుగా జరిగేటట్లు చూడాలని కోరారు.

## రామంతాపూర్ పాఠశాలలో వేడుకలు

**రామంతాపూర్, అక్టోబరు 22 ప్రభాతవార్త :** రామంతాపూర్ ప్రభుత్వ పాఠశాలలో శనివారం దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు బాణసంచా కాల్చుతూ విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి సందర్భంగా విద్యార్థులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, బాణా సంచా కాల్చే సమయంలో తల్లిదండ్రులు సూచనలు పాటించాలని సూచించారు. రోడ్లపై ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా బాణా సంచా కాల్చవద్దని, బాణాసంచా కాల్చే సమయంలో బక్కెట్ లో నీరు ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థులు ఆనందోత్సవాలతో పండుగ చేసుకోవాలని కోరారు.

## విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కృషి : డిఇ హనుమంతరెడ్డి



చైర్‌పర్సన్‌కు వినతి పత్రాన్ని సమర్పిస్తున్న వినియోగదారులు

**మలక్‌పేట, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అస్మాన్‌ఘడ్ విద్యుత్ విభాగం డిఇ హనుమంతరెడ్డి పేర్కొన్నారు. అస్మాన్‌ఘడ్‌లో నిర్వహించిన విద్యుత్ వినయోగదారుల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి విచ్చేసిన సిజిఆర్ఎఫ్ చైర్‌పర్సన్ జయరాజ్, టెక్నికల్, ఫైనాన్స్, కన్జ్యూమర్, ఎఫైర్ సభ్యులు లతి, శోభారాణి, రాజేందర్‌లకు వినియోగదారులు సమస్యల గురించి ఫిర్యాదులు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదులను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో ఎడిఇ రాజేందర్‌రెడ్డి, ఎఇలు వేణుగోపాల్‌రెడ్డి, సత్యనారాయణ, ప్రీతి పాల్గొన్నారు.

## న్యూశాంతినగర్‌లో డ్రైనేజీ అధునీకరణ : ఎం.రజితరెడ్డి



డ్రైనేజీ వ్యవస్థను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రజితపరమేశ్వర్‌రెడ్డి

**ఉప్పల్, అక్టోబరు 22 ప్రభాతవార్త :** ఉప్పల్ డివిజన్ న్యూశాంతినగర్‌లో డ్రైనేజీ వ్యవస్థను పూర్తి స్థాయిలో అధునీకరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కార్పొరేటర్ మందముల్ల రజిత పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మున్సిపల్ ఎఇ వసంత, ఇతర అధికారులతో కలిసి పలు ప్రాంతాల్లో పర్యటించి న్యూశాంతినగర్ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ పూర్తి స్థాయిలో అధునీకరించి ప్రజలకు ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు లఖన్, తుమ్మల దేవిరెడ్డి, గంట చందు, వెంకటేష్, బతిని సత్తయ్య, ధానమ్మ, జ్యోతి, లక్ష్మి, యాదమ్మ, హేమలత, ఉపేంద్ర, భవానీ,శేఖర్, నవీన్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఎ ఛాంపియన్ షిప్ పోటీల్లో లార్డ్స్ విద్యార్థుల జయకేతనం



విద్యార్థులను అభినందిస్తున్న చైర్మన్ సిద్దాల బీరప్ప

**సరూర్‌నగర్, అక్టోబర్ 22 ప్రభాతవార్త:** ఎస్ఎఫ్ఎ ఛాంపియన్ షిప్ పోటీల్లో బాలాపూర్ మండలానికి చెందిన లార్డ్స్ విద్యాసంస్థల విద్యార్థులు సత్తా చాటారు. గచ్చిబౌలి స్టేడియంలో ప్రతిష్టాత్మకంగా జరిగిన స్పోర్ట్స్ ఫర్ ఆల్ ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొన్న లార్డ్స్ పాఠశాల విద్యార్థులు కబడ్డీ, ఖోఖో, స్కేటింగ్, బాడి మ్మింటన్, వాలీబాల్ తదితర క్రీడల్లో విశేష ప్రతిభ కనబరిచి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలించారు. నగరంలోని సుమారు 50 పాఠశాలల నుండి దాదాపు 5 వేల మంది పాల్గొన్న ఈ పోటీల్లో జయకేతనం ఎగురవేసి ఛాంపియన్లుగా నిలిచిన లార్డ్స్ విద్యార్థులను చైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ బి.శ్రీనివాస్‌రెడ్డిలు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను చదువుతోపాటు క్రీడల్లో ప్రోత్సహిస్తున్నామన దానికి వారు సాధించిన విజయాలే నిదర్శనమన్నారు.

## భారీ మెజార్టీతో బిజెపి విజయం ఖాయం: హరిగౌడ్



మునుగోడు ప్రచారంలో లక్ష్మణ్, రాజగోపాల్‌రెడ్డి, హరిగౌడ్

**సైదాబాద్,అక్టోబరు 22 ప్రభాతవార్త:** మునుగోడులో బిజెపి భారీమెజార్టీతో విజయంసాధిస్తుందని బిజెపి నాయకులు లింగాలహరిగౌడ్ అన్నారు. మునుగోడు బిజెపి అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డి, బిజెపి జాతీయ నాయకులు డాక్టర్ లక్ష్మణ్‌ల వెంట ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అనంతరం హరిగౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో పాలన పడకేసిందని, కేవలం ఉప ఎన్నికలు వచ్చిన చోట మాత్రమే ప్రభుత్వం హడివిడిచేస్తూ అభివృద్ధి మంత్రం జపిస్తుందని ఆయన విమర్శించారు. మునుగోడు ప్రజల తీర్పు తెలంగాణాలో మార్పుకు నాంది పలకనుందన్నారు.

## డిగ్రీ కళాశాల విద్యార్థులకు కంప్యూటర్ స్కిల్స్‌లో ఉచిత శిక్షణ

**హయత్‌నగర్, అక్టోబరు 22 ప్రభాతవార్త:** హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు అనుదీప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా ఎమ్మెస్ ఆఫీస్, కమ్యూనికేషన్ స్కిల్స్‌లో శిక్షనను ఇవ్వనున్నట్లు క్లస్టర్ మేనేజరు సాయి రాఘవేంద్ర తెలిపారు. కళాశాల కెరీర్ గైడెన్స్, ప్లేస్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డా. శ్రీనివాసులు శనివారం విద్యార్థులకు కంప్యూటర్ కోర్సులు, ఉద్యోగాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర మాట్లాడుతూ సీఎస్ఆర్ ప్రోగ్రాం కింద విద్యార్థులకు 45 రోజుల పాటు ఉచితంగా శిక్షణనిస్తామన్నారు. శిక్షణ అనంతరం ఉపాధి అవకాశాలను సైతం చూపిస్తామని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ బి.శ్రీనివాస్‌రెడ్డి, అధ్యాపకులు డి.వెంకటేశ్వర రావు, నరేందర్‌రెడ్డి, ఉపేంద్ర పాల్గొన్నారు.

## భారత్ జోడోయాత్ర పోస్టర్ ఆవిష్కరించిన కాంగ్రెస్ శ్రేణులు



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉపేందర్‌రెడ్డి, పున్నా గణేష్‌నేత

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రకు దేశవ్యాప్తంగా అపూర్వ స్పందన లభిస్తుందని యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చిలుక ఉపేందర్‌రెడ్డి, ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేష్‌నేత పేర్కొన్నారు. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రకు సంబంధించి శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సమగ్రత, దేశ సమైక్యత, దేశ రక్షణ కోసం రాహుల్‌గాంధీ చేస్తున్న భారత్ జోడో యాత్ర అక్టోబర్ 24నుండి నవంబర్ 7వరకు తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతుందని తెలిపారు. భారత్ జోడో యాత్రకు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ పదాధికారులు, అనుబంధ సంఘాలు,నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్లెంకి ధనరాజ్‌గౌడ్,బండి మధుసూదన్‌రావు, జ్ఞానేశ్వర్ యాదవ్, షేక్ యూసుఫ్, సయ్యద్ అఫ్జల్, ప్రవీణ్, మల్లేష్ శ్రీకాంత్‌రెడ్డి, ప్రేమ్ నాయక్, కల్యాణ్‌యాదవ్, షేక్ ఫాసిల్, యాదయ్య, కృష్ణ, భాస్కర్, మహిందర్, లక్ష్మయ్య రాజు, పోరడ్ల పాండు, విప్లవరెడ్డి, శ్రావణ్ పాల్గొన్నారు.

## పెంచిన ఇంజనీరింగ్ కళాశాలల ఫీజులను వెంటనే తగ్గించాలి

**హయత్‌నగర్, అక్టోబరు 22 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలల్లో పెంచిన ఫీజులను వెంటనే తగ్గించాలని ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పి.శివ కుమార్, సహాయ కార్యదర్శి వంశీవర్ధన్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింత వెంకటేష్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ ఏఐఎస్ఎఫ్ హయత్‌నగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత విద్యామండలికి పంపిన ఇంజనీరింగ్ కళాశాలల వ్యయ పత్రాలను సరైన పద్ధతిలో పరిశీలించకుండా రాష్ట్ర ఫీజుల నియంత్రణ కమిటీ ఫీజులను పెంచాలని తప్పుడు నివేదికను ప్రభుత్వానికి పంపించిందన్నారు. దీని కారణంగా ఫీజులు పెంచడంవల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కు తీసుకుని పాత విధానంలోనే ఫీజులను నిర్ణయించాలని వారు డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యాలు నాణ్యతా ప్రమాణాలు, వసతులను కల్పించకుండానే ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నాయన్నారు. ప్రభుత్వం పెంచిన ఫీజులను వెంటనే తగ్గించాలని లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్‌ఆధ్వర్యంలో ప్రగతి భవన్‌ను ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్ రెడ్డి, జె.బన్నీ, భానుప్రకాష్, జేశ్వాంత పాల్గొన్నారు.

## పోలీసులు నిర్వహించిన జాబ్‌మేళాకు విశేష స్పందన

**సైదాబాద్, అక్టోబరు 22 ప్రభాతవార్త:** చంపాపేటలోని లక్ష్మీ గార్డెన్స్‌లో సైదాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. తూర్పు మండలం డిసిపి సునీల్ దత్ ముఖ్య అతిథిగా హాజరై జాబ్ మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు పోలీస్ శాఖ కృషి చేస్తుందన్నారు. 30 కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేశాయి. ఈ కార్యక్రమంలో మలక్‌పేట ఎసిపి వెంకటరమణ, సైదాబాద్ ఇన్‌స్పెక్టర్ సుబ్బరామిరెడ్డి, ఎస్ఐలు హరికృష్ణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టై, బెల్టులు, వాటర్ బాటిళ్ళ అందజేత

**సరూర్‌నగర్, అక్టోబర్ 22 ప్రభాతవార్త:** మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు 45వ డివిజన్ కార్పొరేటర్ అక్కి మాధవి ఈశ్వర్‌గౌడ్ టై, బెల్టు, వాటర్ బాటిళ్ళను పంపిణీ చేశారు. సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా ఆమెతో పాటు స్థానికుడు శ్రీనివాస్ సుమారు 300 మంది విద్యార్థులకు టై, బెల్టులు, మంచి నీళ్ళ బాటిళ్ళను అందజేసి స్ఫూర్తిగా నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు స్పందిస్తూ పేద విద్యార్థుల పట్ల సానుకూల దృక్పథం కనబరచిన దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకుడు అక్కి ఈశ్వర్‌గౌడ్, సాకేత్, రిచి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ సబ్‌రిజిస్ట్రార్‌గా ఇస్మాయిల్ నియామకం

**ఉప్పల్, అక్టోబరు 22 ప్రభాతవార్త :** ఉప్పల్ సబ్‌రిజిస్ట్రార్ ఎన్.విజయ్ బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఉప్పల్ ఇంచార్జీ సబ్‌రిజిస్ట్రార్‌గా ఇస్మాయిల్‌ను నియమించారు. ఉప్పల్ సబ్‌రిజిస్ట్రార్ విజయ్‌ను బేగంపేట వల్లభ్‌నగర్‌కు బదిలీచేసి ఆయన స్థానంలో ఉప్పల్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఇస్మాయిల్‌ను ఇంచార్జీ సబ్‌రిజిస్ట్రార్‌గా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఉప్పల్‌లో రెండున్నర ఏళ్లపాటు పనిచేసిన ఎన్.విజయ్‌పై గతంలో పలు విమర్శలు వచ్చాయి. చిలుకానగర్‌లో అక్రమ ప్లాట్లు రిజిస్ట్రేషన్ల ఆరోపణలతోపాటు, ఇతరులప్లాట్లు మరొకరి పేరుతో రిజిస్ట్రేషన్ చేసిన విషయంపై పోలీస్ కేసులు, ఆఫీసు ముందు ధర్నాలు కూడా జరిగాయి. కొత్త సబ్‌రిజిస్ట్రార్ ఇస్మాయిల్ బాధ్యతలు స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలపై నేరుగా కలిసి ఫిర్యాదు చేయాలని కొత్త సబ్‌రిజిస్ట్రార్ ఇస్మాయిల్ సూచించారు.

## నేడు నాగోల్‌లో ఆత్మీయ సమ్మేళన

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** మునుగోడు ఉప ఎన్నికల నేపథ్యంలో ఆదివారం ఉదయం 10గంటలకు నాగోల్‌లోని అనంతుల రాంరెడ్డి గార్డెన్స్‌లో మునుగోడు ఆత్మీయ సమ్మేళనసభ నిర్వహిస్తున్నట్లు నాగోల్ డివిజన్ కార్పొరేటర్ అరుణసురేందర్‌యాదవ్ తెలిపారు. ఆత్మీయ సమ్మేళన సభకు కేంద్ర మంత్రి జీ. కిషన్‌రెడ్డి, రాజ్య సభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్, మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, మునుగోడు బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పలువురు ముఖ్య నాయకులు హాజరవుతున్నారని తెలిపారు. ఎల్‌బినగర్ నియోజకవర్గం పరిధిలోని మునుగోడు నాయకులు, కార్యకర్తలు ఆత్మీయ సమ్మేళన సభకు పెద్దఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.

## రూ. 40లక్షలతో సీసీరోడ్డు పనులు ప్రారంభం : మైనంపల్లి



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి

**నేరెడ్‌మెట్ అక్టోబర్ 22 ప్రభాతవార్త:** మల్కాజిగిరి నియోజకవర్గంలోని డివిజన్లను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు పేర్కొన్నారు. శనివారం నియోజకవర్గ పరిధిలోని గౌతమ్‌నగర్ డివిజన్ ఉత్తమ్‌నగర్, న్యూ వెంకటేశ్వరనగర్‌లో రూ. 40లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ మేకల సునిత రాము యాదవ్, స్థానిక నాయకులతో కలసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కుంటున్న ఇబ్బందులను పరిష్కరించడమే తన లక్ష్యమన్నారు. నాణ్యమైన ప్రమాణాలతో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఇ లౌక్య, ఏఇ దివ్యజ్యోతి, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, రాము యాదవ్, కలనీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు అభినందనీయం: సీఐ సత్యనారాయణ



పారిశుద్ధ్య కార్మికులకు పండుగ కానుకలు పంపిణీ చేస్తున్న సిఐ సత్యనారాయణ, గద్దె విజయ్‌నేత తదితరులు

**వనస్థలిపురం, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** పారిశుద్ధ్య కార్మికులుపరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ విశేష సేవలు అందిస్తున్నారని వనస్థలిపురం పోలీసు ఇన్‌స్పెక్టర్ కోల సత్యనారాయణ పేర్కొన్నారు. బి.ఎన్.రెడ్డినగర్ డివిజన్ టిడిపి అధ్యక్షులు గద్దె విజయనేత ఆధ్వర్యంలో దీపావళి సందర్భంగా పారిశుద్ధ్య, వాటర్‌వర్క్స్ కార్మికులకు మిఠాయిలు,చిరు కానుకలను అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వనస్థలిపురం ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్ హాజరై మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాలను కాపాడేందుకు పారిశుద్ధ కార్మికులు చేస్తున్న కృషి ఎనలేనిదని తెలిపారు. 18 ఏళ్లుగా విజయ్ నేత ఆధ్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం అతిథులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంపన వెంకటేశ్వరరావు, ప్రసాద్ బాలరాజ్, సుధీర్, షాహీన్, కాశ్యప్,శివనేత, మురళీకృష్ణ, సుబ్బారావు, గణేష్, కుమార్, గిరి యాదవ్, అరుణ్ కుమార్, భాను, కాలనీవాసులతో పాటు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాని వినతి : కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి



లోకేష్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న నవజీవన్‌రెడ్డి

**హయత్‌నగర్, అక్టోబరు 22 ప్రభాతవార్త:** హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని ఆయా కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి శనివారం జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్‌కుమార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాతుల చెరువు లోతట్టు ప్రాంతంలో ట్రంక్‌లైన్ పనులు ఆరునెలలుగా నత్తనడకన కొనసాగుతున్నాయని తెలిపారు. డ్రైనేజీ, తాగునీటి పైప్‌లైన్లు ధ్వంసమై స్థానిక కాలనీల ప్రజలు ఇబ్బందులకు లోనవుతున్నారని, సాధ్యమైనంత త్వరగా పనులు సమస్యను పరిష్కరించాలన్నారు. శివారు కాలనీల్లో పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా డ్రైనేజీ, తాగునీటి పైప్‌లైన్, సీసీరోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత క్రమంలో నిధులను మంజూరు చేయాలన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడానికి కృషి : శ్యాంసుందర్‌రెడ్డి




సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రదీప్ తదితరులు

**మలక్‌పేట, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని దిల్‌సుక్‌నగర్ అనిబిసెంట్ ఉమెన్స్ కళాశాల కార్యదర్శి డాక్టర్ శ్యాం సుందర్‌రెడ్డి పేర్కొన్నారు. కళాశాల ఆధ్వర్యంలో ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా కళాశాలలో డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు దేశ విదేశాలలో ఉన్నత స్థాయిలో ఉన్నారని తెలిపారు. కళాశాలలో అత్యుత్తమ అధ్యాపక బృందంతో పాఠ్యాంశాలను బోధిస్తున్నామన్నారు. సినీ నటుడు ప్రదీప్ మాట్లాడుతూ మనిషికి జీవితంలో వ్యక్తిత్వం చాలా ముఖ్యమైన అంశమన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రెసిడెంట్ దయాకర్‌రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ వీణ, వైస్‌ప్రిన్సిపల్ స్నేహ, విద్యార్థులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ జిల్లా కన్వీనర్‌గా మదన్‌బాబు

**సైదాబాద్, అక్టోబరు 22 ప్రభాతవార్త:** నూతన పార్లమెంటు భవన నామకరణ కమిటీ హైద్రాబాద్ జిల్లా కన్వీనర్‌గా సైదాబాద్‌కు చెందిన ఎ.మదన్‌బాబు నియమితులయ్యారు. ఈ మేరకు కమిటీ రాష్ట్ర కన్వీనర్ మహేశ్వర్‌రాజ్ శనివారం మదన్‌బాబుకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మదన్‌బాబు మాట్లాడుతూ నూతనంగా నిర్మిస్తున్న పార్లమెంటు భవనానికి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరును పెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ డిసెంబరు 6న ప్రధానమంత్రి నరేంద్రమోడికి నూతన పార్లమెంటు భవన నామకరణ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.

## విద్యార్థులు ఎన్‌సిసిలో చేరాలి : కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ రంజిత్ చాకో



ఎన్‌సిసికి ఎంపికైన డిపిఎస్ విద్యార్థులకు దిశానిర్దేశనం చేస్తున్న కల్నల్ రంజిత్ చాకో

**సరూర్‌నగర్, అక్టోబర్ 22 ప్రభాతవార్త:** విద్యార్థులు ఎన్‌సిసి (నేషనల్ క్యాడెట్ కార్ప్స్)లో చేరాలని ఎన్‌సిసి యూనిట్ 7 తెలంగాణ గర్ల్స్ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ రంజిత్ చాకో పిలుపునిచ్చారు. బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో 25 మందితో కూడిన ఎన్‌సిసి బాలికల యూనిట్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రంజిత్ చాకో మాట్లాడుతూ ఎన్‌సిసి శిక్షణ పొందడం ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, దేశభక్తి, చక్కని జీవన శైలి, నిస్వార్థ సేవా గుణం, సామాజిక దృక్పథం పెంపొందుతాయని అన్నారు. అంతే కాకుండా వారిలో ఆత్మ విశ్వాసం పెరుగుతుందనీ నాయకత్వ లక్షణాలు అలవర్చుకుంటారన్నారు. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులను ఎన్‌సిసిలో చేరడానికి ప్రోత్సహించాలని ఆయన సూచించారు. అయితే ఢిల్లీ పబ్లిక్ స్కూల్ తరపున ఎన్‌సిసికి ఎంపికైన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మేజర్ మీను తోమర్, పాఠశాల ప్రిన్సిఆల్ పద్మ జ్యోతి తురాగ, ఎన్‌సిసి యూనిట్ సిటిఓ ఎం.పద్మలత తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలు అభినందనీయం



సజ్జనార్‌ను సన్మానిస్తున్న ప్రశాంత్ ముదిరాజ్, శివ నేత

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** వివిధ సేవా కార్యక్రమాలు చేస్తూ ఇతరులకు నేటి యువత ఆదర్శంగా నిలవాలని తెలంగాణ రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ ఎండి విసి.సజ్జనర్ పేర్కొన్నారు. ఎల్బీ నగర్ నియోజకవర్గం ఓబీసీమోర్చా అధ్యక్షుడు పోల్కం ప్రశాంత్ ముదిరాజ్, లైఫ్ సేవర్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు శివనేత శనివారం సజ్జనర్‌ను కలిసి వివిధ అంశాలపై చర్చించి, పలు సమస్యలను ఆయన దృష్టి కి తీసుకువెళ్లారు. లైఫ్ సేవర్స్ ఆర్గనైజేషన్ చేపట్టిన సేవ కార్యక్రమాలను ఆయన దృష్టికి తీసుకువెళ్లగా శివ నేతను అభినందించారు. సేవాకార్యక్రమాలు చేసేవారికి సంపూర్ణ సహకారం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా సజ్జనర్‌ను పుష్పగుచ్చాన్ని అందజేసి శాలువాతో సత్కరించారు.

## మధుకర్‌రెడ్డి నివాసానికి కేంద్ర మంత్రి జోషి



మధుకర్‌రెడ్డితో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి

**సైదాబాద్, అక్టోబరు 22 ప్రభాతవార్త:** నగరంలో వివిధ కార్యక్రమాలలో పాల్గొనడానికి వచ్చిన కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి చంపాపేటలోని భాగ్యనగర్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు జంగం మధుకర్‌రెడ్డి నివాసానికి వచ్చారు. భాగ్యనగర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డితో కలసి తేనీటిని సేవించి పార్టీ కార్యక్రమాల గురించి కాసేపు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని వినతి : కార్పొరేటర్ లచ్చిరెడ్డి




జడ్సీ పంకజకు వినతి పత్రం సమర్పిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

**వనస్థలిపురం, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** బి.యన్.రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని కాలనీలకు నూతన రోడ్లు, పార్కు స్థలాలకు ప్రహరీ గోడలు, వీధిదీపాలకు నిధులు మంజూరు చేయాలని జోనల్ కమిషనర్ పంకజకు బియన్‌రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ శివారు ప్రాంతాలలో నూతన కాలనీలు ఏర్పడడంతో వారికి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని, వర్షాల కారణంగా రోడ్లు గుంతలుగా మారి ఇబ్బందికరంగా ఉన్నాయని, పార్కు స్థలాలు కబ్జాలకు గురికాకుండా ప్రహరీ గోడలు నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని జోనల్ కమిషనర్‌కు తెలుపడం జరిగిందన్నారు.

## హిందు స్మశాన వాటికలో పిచ్చి మొక్కలను తొలగింపజేసిన కార్పొరేటర్ శాంతిశేఖర్



స్మశానవాటికలో పనులు చేయిస్తున్న కార్పొరేటర్ శాంతిశేఖర్

**నాచారం, అక్టోబర్ 22 ప్రభాతవార్త:** నాచారం డివిజన్ పరిధిలోని నాచారం ఎర్రకుంట చెరువు హిందు స్మశాన వాటికలో పేరుకుపోయిన పిచ్చి మొక్కలు, చెత్తాచెదారాన్ని కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ సిబ్బందితో తొలగింపజేసి శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీరాం సత్యనారాయణ, మంగోల్ శివకుమార్, సువర్ణ, సుగుణాకర్ రావు, శ్రీనివాస్, కట్టబుచ్చన్నగౌడ్, సాయిజన్ శేఖర్, వాసు, ఉజ్వల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

**నేడు ఎర్రకుంట చెరువు బస్తీదావఖానాలో మెగా వైద్య శిభిరం... కార్పొరేటర్ ...** ఆర్‌పికెంఫార్మా, నిర్మాణ్ సంస్థల ఆధ్వర్యంలో ఆదివారం నాచారంలోని ఎర్రకుంటచెరువు బస్తీ దావఖానాలో ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసి అవసరమైన వారికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తారని ఈ అవకాశాన్ని స్థానికులు వినియోగించుకోవాలని కార్పొరేటర్ శాంతి శేఖర్ పేర్కొన్నారు.